VISALAANDHRA, VIJAYAWADA. PHONE: No. 876

3 పేజీలు 6 పయాసైసలు రిజిస్టర్డు నెం. A 193

విశాలాంధ్ర

సంపుటి 10] విజయవాడ * 30 అక్టోబరు 1960 ఆదివారం * సంచిక [213

స్థాపితము 1920 రెడ్డి అండ్ కో (రిజిస్టర్డ్) గోపాలపురం పూ.గో.జిల్లా
పూర్వ శాస్త్రీయమైన ఆయుర్వేద మేహపాడ బాళి
సమామేహవర్ధనము
ఔషధములు రుచింపును.
గ్యారంటీ చికిత్స
కేటలాగు సలహా ఉచితము

ప్రధాని నెహ్రూ అస్తిపాస్తుల వివరాలు

కాంగ్రెస్ కేంద్ర కార్యాలయానికి నివేదన

కుల్లానగర్ (రాయపూర్), అక్టోబరు 29

దేశంలోని కాంగ్రెస్ కార్యకర్తలూ, మంత్రులూ తమ ఆస్తిపాస్తులను, ఆదాయాలను గూర్చి పూర్తి వివరాలను కాంగ్రెస్ కేంద్ర కార్యాలయానికి సంపాలని గత పూజా సమావేశంలో ఎ.ఐ.సి.సి తీసుకున్న నిర్ణయానుసారం అటువంటి వివరాలు అందచేసిన మొట్టమొదటి వ్యక్తి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ. ఈ విషయాన్ని శేడిక్కడ ఎ.ఐ.సి.సి. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

క్యూబాపై దాడికి అమెరికా ప్రభుత్వ సైనిక సన్నాహాలు?

గౌతమాలా తీరంలో 13 అమెరికన్ యుద్ధనౌకలు మోహరించినట్లు మాస్కో రేడియో వార్త

క్యూబాలోని గ్వాంటనామో స్థావరంలో అమెరికన్ నావికుల విన్యాసాలు

లండన్, అక్టోబరు 28

క్యూబాపై త్వరలోనే దాడి జరగబోతున్నట్లు "చాలా ప్రముఖాన్ని సూచించే వార్తలు" చేరాయని మాస్కో రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

క్యూబాపై దాడికి సన్నద్ధంగా తూర్పు గౌతమాలా అఖాతంలోకి 13 అమెరికన్ యుద్ధనావలు వచ్చాయని పోవియట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" ప్రకటించింది.

క్యూబా రాజధాని హవానాలోని త్రయోదశేశ్వర మందిర వార్తను ఇజ్వెస్తియా ప్రకటించింది. క్యూబాపై దాడి జరపడానికి గౌతమాలాలో సైనిక సన్నాహాలు చాలా పెద్దఎత్తున సాగుతున్నాయనీ, దానివల్ల ప్రజలు బహిరంగంగా ఆందోళన వెలిబుచ్చుతూ తీవ్రప్రతిఘటన తెలుపుతున్నారని ఆ పత్రిక వ్రాశారు.

ఈ సన్నాహాలన్నీ అమెరికా సైనిక కార్యదర్శి కేంద్రమైన "పెంటగాన్"నుండే జరుగుతున్నాయి. "అందులో ఇందులో గౌతమాలా ప్రభుత్వ కార్యక్రమ లోపమదు. నిస్సందేహంగా చెలరేగుతూనే అమెరికా గౌతమాలా తన భూమిని ఉపయోగించుకోనిస్తున్నదని" ఇజ్వెస్తియా వ్రాసింది.

"క్యూబా పక్షాన దాడిచేయడానికి తరలగా తున్నట్లు" అక్కడ నుండి వార్తలు వస్తున్నాయని మాస్కో రేడియో తన అంతర్జాతీయ ప్రచారంలో వ్యాఖ్యానించింది.

దాడి చేయడానికి కనబడ్డ కొన్ని కారణాలు క్యూబా వైపుకు నడుస్తున్నాయని మరికొన్ని వార్తలు అందాయి.

"అమెరికాలో కలుగబడిగల వర్గాలు ఉద్ధృతమవుతున్న అత్యంత ప్రమాదభరితమైన అంతర్జాతీయ పరిస్థితి ఇది" అని మాస్కో రేడియో ప్రకటించింది.

క్యూబాలో అమెరికా నావికా సైనికులు

వాషింగ్టన్, అక్టోబరు 28

క్యూబాలో అమెరికా సైనికస్థావరమైన గ్వాంటనామోలో నిలిచివున్న యుద్ధనౌకనుండి 1450 మంది అమెరికా నావికా సైనికులు "రాత్రంతా తెలుపు" గడపడంలోనుండి ఆతీరం వెళ్లిపోవడానికి వెళ్లారని అమెరికా నావికాశాఖ నేడు ప్రకటించింది.

క్యూబా, సోవియట్ దేశాల ప్రభుత్వాలు క్యూబాపై అమెరికా దాడి చేయడానికి సిద్ధపడుతున్నదని ప్రకటించడం వల్లనూ ఈ సైనికులను అనాలా సైనిక స్థావరానికి ఎలాంటి కారణం చెప్పకుండా పంపడం జరిగితే ఇదొక దాడిచేసే బలగమని లేదా అందులోనుండి కదలగల దని గాని అర్థం చెప్పకుంటారని కనుకనే చెలరేగిన సైనికులు వెళ్తున్నట్లు ప్రకటించారని అమెరికన్ అధికారులంటున్నారు.

ఒక అమెరికా అధికారి ఇలా అన్నాడు: "మూడూలు విన్యాసాలు జరిగే సందర్భంలో ప్రకటనలు చేయడమంటూ వుంటాయి. కాని ఈ సారి ఆ సాంప్రదాయాన్ని విడిచిపుచ్చి మూడూలు విన్యాసాలేనని ప్రకటించి కలిపివుంటారు",

అయితే విశ్రాంతి తీసుకోవడానికని లేదా మరొక పోటీకి పోయే పోటీలో ఎక్కించి తరలించడానికి గాని గ్వాంటనామో స్థావరంలో ఒక మూడు వారాలు వేచి వుండి నావికా సైనికులను తీర్చడం సాధారణంగా జరుగుతూ వస్తుందని ఇక్కడ అధికారవర్గాల వల్ల తెలియవచ్చింది.

ఈ స్థావరానికి చుట్టిన సైనికులు మూడువారాలుపాటు తర్ఫీదు విన్యాసాలు చేయడానికి వెళ్ళారని వారం క్రితమన్నారు.

ఈ గ్వాంటనామో స్థావరం క్యూబాలోని ఓరియంటే రాష్ట్రంలో వుంది. రాజధాని నగరం హవానాకు 572 మైళ్ళ దూరం. దీని వైశాల్యం

[మిగతా 8 వ పేజీలో]

హవానా రేడియో హెచ్చరిక

హవానా, అక్టోబరు 29

క్యూబాలోని అమెరికా రాయబారి ఫిలిప్ బోన్సాల్ అకస్మాత్తుగా వాషింగ్టన్ బయలుదేరి వెళ్ళాడు. అతడు వెళ్ళి పోతూండగా, వైట్ హౌస్ అధ్యక్షుడు కెన్నెడీ "అమెరికా కత్తి, క్యూబా కర్రెల్లారా" అని నినాదాలిచ్చాడు.

క్యూబా రేడియో నేడు ప్రకటన చేస్తూ, గౌటమాలా సరిహద్దుల్లో అమెరికన్ అధికారులు గమనం పెంచారని, దాడికి సిద్ధంచేసే ధోరణిలో సైనిక సన్నాహాలు జరుగుతున్నాయని తెలియజేసింది.

భారత అణుకేంద్రానికి ఫ్రాన్సు సాయం

పారిస్, అక్టోబరు 25

బొంబాయి సమీపంలో కారాపూర్ వద్ద అణుకేంద్రం నిర్మాణానికై ఫ్రాన్స్ సహాయం చేయడానికి వుపకరిస్తుంది.

ఈ విషయమై భారతదేశానికి చెందిన శ్రీ భాభా ప్రస్తుతం ఫ్రాన్సులో చర్చలు జరుపుతున్నాడు.

అల్జీరియా ప్రదర్శనలలో మొత్తం 140 మందికి గాయాలు

పారిస్, అక్టోబరు 28

పారిస్‌తోసు, ఫ్రాన్స్ అంతటాసు అల్జీరియాకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వాలని కోరుతూ జరిగిన ప్రదర్శనలపై పోలీసుల దాడి ఫలితంగా మొత్తం 140 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

ఆ ప్రదర్శనలపై యునైటెడ్ సోషలిస్టు పార్టీ ఒక ప్రకటన చేస్తూ, అల్జీరియాలో శాంతి స్థాపనకై ఫ్రాన్సులో ఒక ప్రత్యేక సైన్య ఉద్యమాన్ని ప్రారంభించడానికి అవకాశాలున్నాయని ఈ ప్రదర్శనలు తెలియజేస్తున్నాయని ఈరోజు ప్రకటనలో అన్నారు.

ఆటవిక శాసనం

రాయపూర్ అ. భా. కాం కమిటీ సమావేశంలో అధికారం కోసం వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెసు పార్టీమధ్య చెలరేగిన తగాదాలు చర్చకు వచ్చాయి.

(శంకర్స్ వీక్లీ సౌజన్యంతో.)

సైనిక చర్యలకు దిగవద్దని ప్రధాని కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, అక్టోబరు 28

క్యూబాపై సామ్రాజ్యవాదులు దాడి జరుపుతామనే బెదరింపు సైనిక చర్యల్లోకి మారకుండా వుండడం చాలా అవసరమని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఈ నేత అన్నారు. తాము క్యూబాకు చేస్తామన్న రాకెట్ల సహాయం అవసరం పడకుండా వుంటుందనీ, సామ్రాజ్యవాదులు క్యూబాపై దాడి చేయకుండా వుంటారనీ కృశ్చేవ్ తన ఆశాభావం వ్యక్తపరచారు.

క్యూబాపై అమెరికా సైన్యాల దురాక్రమణ జరిగితే క్యూబా ప్రజలకు తన రాకెట్లతో సోవియట్ యూనియన్ సహాయపడగలదని గత జూలైలో అఖిల సోవియట్ ఉపాధ్యాయ మహాసభలో కృశ్చేవ్ హెచ్చరించారు.

క్యూబా పత్రికలవారితో కృశ్చేవ్ ఇలా అన్నారని తాసేస్ సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

"సోవియట్ యూనియన్, క్యూబాలమధ్య అభివృద్ధి పొందుతున్న సత్సంబంధాలు చాలా సంతృప్తి కలిగించాయి."

నేటిరాత్రి మాస్కో రేడియో ఇలా ప్రకటించింది:

"గ్వాంటనామోలో గల అమెరికా సైనిక స్థావరాన్ని గురించి గత కొంత దినాలలో చాలా పెద్ద గందరగోళం చేపడ్డారు. క్యూబా ప్రజల కోర్కెలకు భిన్నంగా యీ స్థావరంలో అమెరికా సైన్యాలు వుండటం మంచిదే క్యూబా ప్రజలపై దురాక్రమణ జరపడమవుతుంది.

"ఇది అమెరికాకు పూర్తిగా తెలుసు. అందుకనే పత్రికలలో ఏదో దాడిజరుగుతున్నదనే గందరగోళాన్ని అమెరికా లేవగొట్టింది. అంటే యీ దాడికి క్యూబా సన్నద్ధమవుతున్నట్లు, ఆ స్థావరంలోవున్న నేలపై అమెరికా సైనికులు ఏదో ఎత్రభూతాన్నుండి అమెరికాను కాపాడుతున్న వీరోచిత రక్షకులైనట్లు చిత్రిస్తున్నారు.

"ఈ కల్పనాట్టే ప్రచారోద్యమం ఎందుకు జరుగుతున్నదో లోకానికి తెలుసు. క్యూబాపై దురాక్రమణ జరపడానికి అమెరికా పాలకవర్గాలు పూనిచే ప్రచార సన్నాహాలలో ఇది ఇంకొక పన్నుగడే అని మాస్కో రేడియో తెలిపింది.

మద్యం అధికారులకు: నిషేధం - ప్రజలకు!

తిరువనంతపురం, అక్టోబరు 29

మద్యం సేవించడానికి పర్మిట్లు గల ఉద్యోగులను మద్యపాన నిషేధ ప్రాంతాల్లో నియమించరాదని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు మద్యపాన నిషేధ శాఖామంత్రి శ్రీ చంద్రశేఖరన్ నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఇటువంటి పర్మిట్లుగల వారి కోసం 1959-60 లో 15 268 గ్యాలన్ల విదేశీ మద్యాలను రాష్ట్రంలోకి దిగుమతి చేసినట్లు మంత్రి తెలిపారు.

చైనా నేపాలు సరిహద్దు సమస్యలపై ఒప్పందం

అంగీకృతాంశాల అమలుకు పరిశీలక బృందాలు

ఖాట్మండూ, అక్టోబరు 29

ఖాట్మండూలో జరిగిన చైనా-నేపాలు సరిహద్దు సంప్రదాయపై నేడు ఒక సంయుక్త ప్రకటన వెలువడింది. అనేక విషయాలపై ఒప్పందం కుదిరినట్లు వాటిని అమలు పరచడానికి సరిహద్దుకు త్వరలో పరిశీలక బృందాలు వెళ్ళుతున్నట్లు ఆ ప్రకటనలో వుంది.

ఈ సంప్రదాయాలు ఖాట్మండూలో అక్టోబరు 26 న పూర్తి అయ్యాయి పెకింగ్‌లో డిసెంబరు మూడవ వారంలో సంప్రదాయాల రెండవ భాగం ప్రారంభమవుతుంది.

క్రింది సమస్యలపై ఏకగ్రీవంగా అంగీకారం కుదిరిందని సంయుక్త ప్రకటన పేర్కొంది. (1) సంయుక్త సంఘం కర్తవ్యాలు, కార్యక్రమనిర్వహణ (2) మొత్తం సరిహద్దు సమస్య పరిష్కారంపై సాధారణ ఒప్పందం. (3) సరిహద్దుపైగల నేపాల్ స్వతంత్ర ప్రాంతాల యాజమాన్యంపై ఉభయ పక్షాలకు సంతృప్తికరమైన ఒప్పందం (4) దర్యాప్తు, సర్వే జరపడానికై ప్రాంతాలకు సంయుక్త బృందాలను పంపించడం, ఈ బృందాల కర్తవ్యాలు, కార్యక్రమాలు, ఒప్పందం. 5) మొత్తం సరిహద్దు పొడుగునా సర్వే చేయవలసిన స్థలాల నిర్ణయంపై ఒప్పందం.

విమాన ప్రమాదంలో 12 మంది దగ్ధం

మిస్సౌలా (మొంటానా), అక్టోబరు 25

ఎనిమిదిమంది ప్రయాణీకులను, నలుగురు సిబ్బందిని మోసుకుపోతున్న విమానం ఒకటి ఇక్కడకు 20 మైళ్ల దూరంలో కూలిపోయింది.

"అందులో ప్రతి ఒక్కరు దగ్ధమై పోయారు" అని ఒక ప్రత్యక్ష సాక్షి చెప్పాడు.

ప్రైవేటు స్కూళ్ళ స్వాధీనంబిల్లు

సింహళ పార్లమెంటు ఆమోదం

కొలంబో, అక్టోబరు 29

2 వేల ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలుకలిగించే బిల్లును నేడు సింహళ పార్లమెంటు ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 68 గురు, వ్యతిరేకంగా 17 గురు వోటు చేశారు.

క్యూబాపై అమెరికా సైన్యాల దురాక్రమణ జరిగితే క్యూబా ప్రజలకు తన రాకెట్లతో సోవియట్ యూనియన్ సహాయపడగలదని గత జూలైలో అఖిల సోవియట్ ఉపాధ్యాయ మహాసభలో కృశ్చేవ్ హెచ్చరించారు.

క్యూబా పత్రికలవారితో కృశ్చేవ్ ఇలా అన్నారని తాసేస్ సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

"సోవియట్ యూనియన్, క్యూబాలమధ్య అభివృద్ధి పొందుతున్న సత్సంబంధాలు చాలా సంతృప్తి కలిగించాయి."

నేటిరాత్రి మాస్కో రేడియో ఇలా ప్రకటించింది:

"గ్వాంటనామోలో గల అమెరికా సైనిక స్థావరాన్ని గురించి గత కొంత దినాలలో చాలా పెద్ద గందరగోళం చేపడ్డారు. క్యూబా ప్రజల కోర్కెలకు భిన్నంగా యీ స్థావరంలో అమెరికా సైన్యాలు వుండటం మంచిదే క్యూబా ప్రజలపై దురాక్రమణ జరపడమవుతుంది.

"ఇది అమెరికాకు పూర్తిగా తెలుసు. అందుకనే పత్రికలలో ఏదో దాడిజరుగుతున్నదనే గందరగోళాన్ని అమెరికా లేవగొట్టింది. అంటే యీ దాడికి క్యూబా సన్నద్ధమవుతున్నట్లు, ఆ స్థావరంలోవున్న నేలపై అమెరికా సైనికులు ఏదో ఎత్రభూతాన్నుండి అమెరికాను కాపాడుతున్న వీరోచిత రక్షకులైనట్లు చిత్రిస్తున్నారు.

"ఈ కల్పనాట్టే ప్రచారోద్యమం ఎందుకు జరుగుతున్నదో లోకానికి తెలుసు. క్యూబాపై దురాక్రమణ జరపడానికి అమెరికా పాలకవర్గాలు పూనిచే ప్రచార సన్నాహాలలో ఇది ఇంకొక పన్నుగడే అని మాస్కో రేడియో తెలిపింది.

గాంధీజీ కలలుకన్న విశ్వమానవ శాంతి

సంపూర్ణ నిరాయుధీకరణ ద్వారానే సాధ్యమని శాంతి సంఘాధ్యక్షులు శ్రీ సుందరలాల్ ఉద్ఘాటన

కృశ్చేవ్ గాంధిజీకి ప్రతిబింబమని ప్రశంస

విజయవాడ, అక్టోబరు 29

నేటి ప్రపంచంలో నిరాయుధీకరణే కీలక సమస్యయనీ, ప్రపంచ యుద్ధాన్ని అరికట్టి మానవాళికి శాంతి చేకూరాలన్న గాంధీజీ కలలు నిజంకావడానికి నిరాయుధీకరణ సాధించడమే మార్గమని అఖిలభారత శాంతిసంఘ అధ్యక్షులు శ్రీ సుందర్‌లాల్ ఈరోజు ఇక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు

ప్రపంచ శాంతికై సోవియట్ ప్రధాని కృశ్చేవ్ చేస్తున్న ప్రతిపాదనలు చూస్తే కృశ్చేవ్ గాంధీజీకి ప్రతిబింబమని గాంధీజీ శిష్యునిగా తాను భావిస్తున్నానని శ్రీ సుందరలాల్ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

అంతర్జాతీయ సమస్యలన్నీ యిప్పుడు పూర్తి నిరాయుధీకరణ సాధించడం అవసరం. నిరాయుధీకరణ లేని అణ్వస్త్రాల నిమ్మయోజనం, నిరర్థకం. నిరాయుధీకరణే నేటి కీలక సమస్య అలాంటి సమస్యను ప్రపంచ అధినేతలే చర్చించాలి గాని రెండవ తరగతికి చెందిన ప్రతినిధులు వ్యర్థ ప్రయోజనం దక్కదు. అందువల్ల అన్ని రాజ్యాధినేతలతో కూడిన నిరాయుధీకరణ సమావేశం అత్యంత త్వరలో ఆహ్వానించి సమావేశానికి విరామ సభ్య దేశాలను, సభ్యదేశాలుగాని వాటిని కూడ ఆహ్వానించాలి. నిరాయుధీకరణ, శాంతి ప్రపంచంలోని అన్ని రాజ్యాలకు సంబంధించినవి..

అమెరికా వెనుకంజ

ప్రపంచశాంతికై నిరాయుధీకరణను సాధించడంలోనూ, అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గించడంలోనూ అమెరికా ముందుకు రాకపోతున్నది ఆ దేశంలో బడా పెట్టుబడిదారులు, మారణాయుధాలను ఉత్పత్తిచేసే పారిశ్రామికవేత్తలు ఇందుకు అడ్డుగా తయారయ్యారు. వీరి స్వార్థ ప్రయోజనాలను అమెరికా ప్రభుత్వం భారతదేశం చేయకుండా వ్యవహరించలేకపోతున్నది.

గాంధీజీ ప్రతిబింబం కృశ్చేవ్

సంపూర్ణ నిరాయుధీకరణను సాధించాలని, అన్నిదేశాల రక్షణ మంత్రిత్వ శాఖలను రద్దుచేయాలనీ, సైనిక శిక్షణ

(మిగతా 2వ పేజీలో)

ఎన్నికలసంఘ నిర్మాణంపై తీర్మానానికి ఎ.ఐ.సి.సి. ఆమోదం

రాయపూర్‌లో అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశం ప్రారంభం

రా. కు. బగర్, అక్టోబరు 29

కాంగ్రెసు ఎన్నికల సంఘంలోని నలగురుగురు సభ్యులు ఇదివరకటివలె మూడూలు మెజారిటీతోగాక, మూడిటిలో రెండువంతుల మెజారిటీతో ఎ.ఐ.సి.సి. నుండి ఎన్నిక కావలెనని కార్యవర్గం ప్రతిపాదించిన తీర్మానాన్ని రాయపూర్‌లో నేడు సమావేశమైన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆమోదించింది. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సభలకధ్యక్షత వహించారు.

సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రస్తుతానికి కేంద్రప్రభుత్వం సంబంధిత రాష్ట్రాలు, భాషా, కుల విభేదాలను తొలగించి, పేద దారిద్ర్యాన్ని పారద్రోలాలన్న లక్ష్యసాధనకు క్రమించలేనిదిగా విజృంభిస్తేనే

నేటి కేంద్ర ప్రతిష్ఠాపనోత్సవానికి ప్రధాని నెహ్రూ 15 నిమిషాలు ముందుగా అరుదెంచారు. సభాపదరంగా నిండిపోయిన ప్రజలకు ఆయన అభివాదం చేయగానే ప్రజల హర్షధ్వానాలు చేశారు.

తరువాత ప్రధాని నెహ్రూ, కేంద్ర ప్రతిష్ఠాపన సందర్భంలో అక్కడ సుమారుగా వున్న వేలాదిమంది ప్రజలు పైపుగానా నడవలేకపోయిన శ్రీ నెహ్రూ వారికి "నమస్తే" చెప్పారు. పిల్లలను ముద్దాడారు.

కేంద్ర స్థాయికి ఆయన "గాంధీ కుటీరం" వుంది. ఇది మహాత్మాగాంధీ సేవాగ్రామ ప్రతిరూపం, ఈ కుటీరంలో చర్కా తిప్పుతున్న జాతిపిత విగ్రహం వుంది.

కాంగ్రెస్ సభల తన తీర్మానపై చర్చలు వాడివేడిగా అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్ర గతంలో ప్రజలకేక భువ విజయాలను సాధించేందుకు ఉత్సాహపర్చిందన్నారు ఇప్పటికీ అటువంటి ఉత్సాహంతో ప్రజలు కలిసిస్తారని, యింకా భూవిజయాల సాధనకు ధన వ్యయంతో మాత్రమే అది సాధ్యం ఉత్సాహాన్ని ఊపుమీదుతుందని అన్నారు

కాంగ్రెస్ కేంద్ర ప్రధాన భారత దేశ స్వారంత్ర్యం పొందిన దేశ పరిస్థితిని సాధించిందని శ్రీ రెడ్డి అన్నారు. ఉత్సాహవంతమైన జాతీయత్వం క్రింద మహాత్మాగాంధీ అడుగుజాడల్లోనే స్వాతంత్ర్యోద్యమం సాధనకై భారతజాతి నడిచిందన్నారు

శ్రీ సంజీవరెడ్డి యింకా యిలా అన్నారు:

"ఆ నాటి స్వాతంత్ర్య పోరాట

[మిగతా 2-వ పేజీలో]

వియంతియానేపై థాయ్ ఆర్థిక ఆంక్షల తొలగింపు

వియంతియానే, అక్టోబరు 28

లావోస్ రాజధాని నగరం వియంతియానే మీద థాయిలాండ్ విధించిన ఆర్థిక ఆంక్షలను థాయ్ ప్రభుత్వం తొలగించిందని లావోస్ ప్రధాని పొరన్నా భాసూ రాకసూ తెలుపు నేడిక్కడ ప్రకటించారు.

పొరన్నా భాసూ అధికారానికి రావడానికి కారణమైన గాలిమబ్బు తుపు సేవల విప్లవం జరిగిన తర్వాత ఆర్థిక సంబంధాలు తిరిగి పునర్వర్తనం ఇక మొదటిదాని.

వియంతియానే నగరం థాయ్ లాండ్‌ను ఆనుకొని ప్రవహిస్తున్న మెకాంగ్ నదీ తీరాన వున్నది. వియంతియానే మిగతా ప్రపంచంతో భూమార్గాన సంబంధాలు పెట్టుకోడానికి థాయ్‌లాండ్ ద్వారా తప్ప మరి మార్గంలేదు.

ఈ పరిణామాన్ని వియంతియానే ప్రజలు అనుకున్నట్లుగానే వియంతియానే నగరంలో పరిస్థితి యెదుర్కొన్నదని తెలిసి సంతోషిస్తారు.

లావోస్-థాయిలాండ్ సరిహద్దుల మెకాంగ్ నది సరిహద్దులను తిరిగి తెరవడం, సరుకుల రవాణాకు అడ్డంకి మీద బయలుదేరిందని వియంతియానేలో వున్న థాయ్ రాయబారి కార్యాలయం తిరిగి తెరవబడిందని ప్రధాని పొరన్నా భాసూ చెప్పారు.

20 వేల బస్తాల బియ్యాన్ని థాయ్‌లాండ్ నుండి లావోస్ కొనడానికి నిన్న యిక్కడ ఒక ఒడంబడిక జరిగింది.

తెరలేస్తోంది

వన్ వే ట్రాఫిక్

మన ఆలోచనం సోమలిజం అయితే అందుకు గుత్తపెట్టుబడిదారీ పత్రికల సాధనలు కాకూలవు మనం కోరేది స్వేచ్ఛామయిక, కాంతిశాయక మహా జీవనం అయితే అందుకు చాలర్ వ్యాపారం పీడిత, బంధిత 'ఫ్రీప్రెస్' ప్రచార సాధనం కాజాలదు. గుత్తపెట్టు బడిదారీ పత్రికల ప్రచారసాధనలుగా చలామణి అవుతూండగా సత్యం బ్రతకడం అడవిమృగనోట్లో తీదూర్చి బయటకు పడటమంతటిదే. యథార్థానికి ఒక విప్రుడు మేకను తీసుకుపోతూండగా దారిలో నలుగురు దొంగలు కాలుగు వోట్లా నిలబడి "యథార్థానికి మక్కాం మనికి పనికిమస్తుంది నిచ్చి కాదా" అన్నారట. కల్లనిజమనిపించి ఆ అమాయకుడని జేతిలుండి మేకను లాక్కొని తప్పుకుపోయారు ఆ ఘటికులను పోలినదే మన "పత్రికా రాజాలు" కొన్ని. అందులో ఒకటి "ప్రెస్సు ఆఫ్ ఇండియా."

మన దేశం, ప్రజలూ తలపెట్టిన ఆశయాలకూ, లక్ష్యాలకూ, వ్యతిరేక ప్రచారాన్ని నిత్యం మోసిపోయిడమే ఇప్పటికీ ఈ పత్రిక పనిగా పెట్టుకుంది.

జరిగి నలభైఐదేళ్ళయినా ప్రజలను పొందిన విరాసులో కృష్ణేవ్ పాత్రన్ను యీ పత్రిక ఖండించింది. తిట్టస్థరాజ్యాన్ని, లన్నిటి పొగ్రాసా మోదాలు పొందిన భారత ప్రధాని వైఖరిని దుయ్యబట్టింది. అదుగన ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ సలహాను బాటించకపోవటం ఈ పత్రికకు కంటగింపుగా తోచింది. అంతటితో కోపం చల్లారలేదు! కడకి నెహ్రూ యీ మధ్య మనిపిన పత్రికా విలేకరుల సమావేశంలో అడుగన్న ప్రశ్న వాడ్డ ఒక ప్రశ్న వేశాడు "ప్రెస్సు ఆఫ్ ఇండియా" కృష్ణేవ్‌ని దుయ్యబట్టిన విధానం భారత పోలీసుల మైత్రి కలుషిత మయ్యేందుకు అవకాశ మివ్వదా? అనేది ఆ ప్రశ్న. అందుకు పండిత నెహ్రూ "దాని శ్లేష్మంలో దాన్నే పడి తన్నుకోనివ్వండని" సమాధానం చెప్పారు. మరింత కారం రాసుకున్నది 'ప్రెస్సు ఆఫ్ ఇండియా"కు.

స్వదేశీపరమ అంటే తోటి రాజ్యాల రాజ్యాధికారులపైన ఏ విమర్శా పడదనేది కాదు అర్థం. అవి మర్యాదపూర్వకమైందిగా వుండాలన్నదే మన యం. కాని "ప్రెస్సు ఆఫ్ ఇండియా" యీ నెల 17 వ తేదీన ప్రచురించింది అందుకు భిన్నం. మొదటే వచ్చింది ఘాటైన వ్యాఖ్యానం దాంతో "ఫ్రీ ప్రెస్" విమర్శను అరికట్టటమా? ఎంతటి ఘోరాత్యాచారం అటూ 24 వ తేదీన మరొక సంపాదకీయం వ్రాసింది "ఫ్రీ ప్రెస్" అవకరమే. కాని అది మొదటికి మోసం తెచ్చేదికాదు. "ఒక్క పేట్రాఫిక్కూ" కాకూడదు.

పత్రికా స్వాతంత్ర్యాన్ని గూర్చి ఇంతగా వాపోయే "ప్రెస్సు ఆఫ్ ఇండియా"లో కొంత స్వాతంత్ర్యాన్ని తీసుకుపనిస్తోంది? ఇకముందు అవకాశం ఎంతగా వుండాలని కోరుకుంటోంది?

"ప్రెస్సు ఆఫ్ ఇండియా. "మనకి మనే కలిగిన సంపుకున్న నిచేకలను భారత దేశంలో వున్న అమెరికా ఉద్యోగులు గుర్తించేస్తున్నారు. శిఖరాగ్ర సమావేశం అనే ప్రపంచాయాన్ని మంట కలిపేయం-2వ మాసోదంతం పైన సంపాదకీయం కొన్ని మంచివ్యాఖ్యలు చేయగా ఆ ప్రచారాన్ని కట్టి పెట్టించేందుకు అమెరికా రాయబార కార్యాలయం నుండి ఒక పెద్ద ప్రతినిధివర్గమే బొంబాయికి దిగుమతి అయింది. ఈ మధ్య అమెరికన్ సాహిత్యాభ్యాదాన్ని సాహసోపేతంగా ఎత్తిచిన మ్యూబా విషయాలలోనూ యీ పత్రిక పిల్లిమొగ్గలు వేసింది."

ఈ బండారాన్ని జూలై 23 వ తేదీన 'బ్లిట్జ్' పత్రిక బయటపెట్టింది

ఇకపోతే పత్రికా స్వాతంత్ర్యాన్ని గురించటం మాటలాడితే దాని పై దాడి జరిగింది యీ 'ప్రెస్సు ఆఫ్ ఇండియా'లోనే. వైశాఖ సంపాదించిన నిస్సహాయ వార్తా సంస్థ మనకు పత్రికల్లో పడుతున్న వివరాలలో, కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెను గురించో మరొక దాన్ని గురించో ప్రసారం చేస్తున్నదని మొదట అపార్థంచేసింది, దాన్ని నిషేధించమని ప్రభుత్వం చేస్తూ సంపాదకీయం వ్రాసింది యీ 'స్వేచ్ఛా పిపాసి.'

అదేమంటే కమ్యూనిస్టు రాజ్యాల్లో "మన దేశాన్ని గురించి విమర్శలూ చేయకూడదు. విమర్శకాత్మక వార్తలూ చేయకూడదు. మనం మాత్రం 'స్వేచ్ఛా జీవులం' కనుక కమ్యూనిజాన్ని కడుక్కోవటానికి మన దేశాల అంతర్గత విషయాలనూ దుయ్యబడుతూ, ఆ రాజ్యాధిపతులను ఇష్టమొచ్చిన రీతిని తూలనాడుతూ వ్రాతామనూచ్చు, గీయనూచ్చు". ఇదీ ధోరణి!

ఈ సిద్ధాంతాన్ని గమనించే కాబోలు ఆదుర్యగ సోవియట్ యూనియన్ పత్రిక ఒకదాట్లో మన దేశ పరిస్థితిని గురించి విమర్శిస్తూ వ్రాయడం అత్యంత కఠినతరంగానూ అని పార్లమెంటులో ఒక క్రమేణుడు, ప్రశ్న వేయగా పత్రిక ప్రభుత్వోద్యోగుల

తొలగించిన రైల్వే కార్మికులకు సహాయం

హైద్రాబాదు, అక్టోబరు 27

ఇటీవలజరిగిన కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెలో పాల్గొన్నందుకు ఉద్యోగంనుండి తొలగించివేసిన రైల్వే కార్మికులకు సోదర కార్మికులు సహాయపడాలని రైల్వే కార్మికుల రక్షణసంఘం ఒక విజ్ఞప్తి చేసింది.

ఈ సంఘ ప్రతినిధి ఒకరు విలేకరులతో మాట్లాడుతూ 60 మంది కార్మికులను తొలగించారని చెప్పారు. మరొక ఆరుగురుమీద డిపార్టుమెంటు ద్వారా డిస్మిస్ జరిపి తొలగించారన్నారు. వీరిలోగాక మరో 42 మందిమీద కేసులు నడుస్తున్నాయని తెలిపారు.

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్.

1. ఈ దిగువ ఉదహరించిన పనులకొరకు సీలుచేసిన టెండర్లు కాంట్రాక్టుసూపర్ వైజరుగారి ఆఫీసులో, సూపరింటెండింగు ఇంజనీరు వారిచే (హెడ్ క్వార్టర్సు - విజయపురి సౌత్) వారి ఆఫీసునందు తి 10-12-60 సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును

పనిపేరు : కాగార్జునసాగర్ వద్ద కాలువ నెం.84-7-63 వద్ద కాలువకు యాక్విడక్టు కట్టుట - ఎర్త్‌వర్కు మరియు డిపాజిట్టు. రు. 96 200 లు, టెండర్ డిపాజిట్టు : రు. 96 200 లు, కాలపరిమితి. 30 మాసములు.

2. ఒక్కొక్కపనికి టెండరు ఫారం ఖరీదు సేల్సుటాక్సుతో సహా రు. 51/- (రూపాయి ఒక్కరూపాయలు మాత్రం)

3. టెండరు ఫారములకు దరఖాస్తు తి 25-11-60 లోపుగా పంపవలెను.

4. టెండరు ఫారంలు 26-11-60 తేదీ తరువాత యివ్వబడును.

5. కంట్రాక్టు ఫారము లంప్‌సమ్.

6. టెండరు ఫారములు ఖరీదు శ్రీ కే అండ్ అక్కౌంట్సు ఆఫీసరు నెం. 8 విజయపురి సౌత్ కాంట్రాక్టర్సు, యూనియన్ స్టేటు బ్యాంకులోగాని హైద్రాబాదు బ్యాంకులోగాని చెల్లించి సరళ డ్రాఫ్టు టెండరు ఫారముల దరఖాస్తులతో పంపవలయును.

(సం.) యస్. రాఘవాచారి, సూపరింటెండింగు ఇంజనీరు.

టెండరు నోటీసు

డిగొల్లప్రోలు కోవరేటెడ్ మార్కెట్

No. B 636 గొల్లప్రోలు.

తూ॥గో॥ జిల్లా పిఠాపురంతాలూకా A. P. జల్లపల్లి గ్రామములో ది గొల్లప్రోలు మార్కెటింగు సొసైటీ లిమిటెడ్ N. B 636 1960 వ సంవత్సరములో కట్టబోవు అగ్రికల్చరు గోడౌనుల నిర్మించుటకు సీల్డు టెండర్లు పిలవబడుచున్నవి

టెండర్లతో మొకటి 2½% ధరావతు రూ 250 లతో తి 24-10-60 నుండి 14-11-60 తేదీ సాయంకాలము 5 గంటల వరకు యీ మిగుత సంతకముదారునకు టెండర్లు దాఖలు చేయవలెను టెండర్లు భారము వరచిన తరువాత మిగతా ధరావతు 2½% రూ 250 లు సొసైటీఆఫీసులో కట్టవలయును సరళ టెండరు ఫారములు సొసైటీ ఆఫీసులో ఫారము 1కి రూ 5.10 వ పై చెల్లింపు పొందవచ్చును. ఎస్టిమేట్లు మొత్తము విలువ 11,400 రూపాలు.

సొసైటీ పాలకవర్గమువారు వచ్చిన టెండర్లనుబట్టి ఏకంటిగాని, అన్ని టెండర్లుగాని ఏ విధమైన కారణము లను తెలియపరచక నిరాకరించుటకు పూర్తి హక్కులను కలిగియున్నారు.

టెండర్లు తి 15-11-60 తేదీ మధ్యాహ్నము 12 గంటలకు సొసైటీ ఆఫీసులో పాలకవర్గము వారిచే విప్పబడును టెండర్లు పెట్టినవారుగాని వారి ఏజంట్లుగాని టెండర్లు విప్పు సమయమున హాజరు కావచ్చును.

కడ్డిశెట్టి కడ్డిబాబు, ప్రెసిడెంటు.

అవసరమైతే మొబూటూ సైనికుల కాల్చివేత

కాంగోలో పౌరజీవిత రక్షణకై ఐరాస సైన్యాలకు శ్రీ దయాళ్ ఉత్తరువు

లియోపాల్డ్‌విల్లే, అక్టోబరు 28

కాంగోలో పౌరజీవితాన్ని సాధ్యమైనంతగా పరిరక్షించడంలో ఐరాస కన్నీదళాలను దుండగులు మొబుటూ సైనికులు అడ్డుకొన్నట్లయితే తుపాకులతో కాల్చివేయ వలసిందిగా కాంగోలో ఐరాస ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ ఈ వేళ ఉత్తరువు లిచ్చారు. కర్నల్ మొబుటూ సైనికులు, కొన్ని రాజకీయపక్షాలు, కలిసి పౌరజీవితం సాధ్యమైనంతగా అస్తవ్యస్తం చేయడానికి పూర్తి సహకరించుకోవాలని పిలుపునిస్తున్నారు. తిన్నీ కట్టుకొనేందుకే ఐరాస కన్నీదళాలకు అమెరికా కాలుకు పుచ్చుకొన్నవి

ఇక్కడ ఎల్లప్పుడూ రెండు మూడు వేలమంది అమెరికా సైనికులు, అధికారులు వుంటూరని అంచనా.

ఈ పరిస్థితినుండి అమెరికా వైదొలగివేయాలని డిమాండు చేయనున్నదని కాంగో ప్రధాని చార్టర ఫెడెల్ శాస్త్రి అనేకపార్టులు ప్రకటించి వున్నారు.

కాంగో

(1వ పేజీ తరువాయి)

36 వేల ఎకరాలు; ఇందులో అత్యధిక భాగం నీరు, ఉప్పు చర్రల క్రింద వున్నది. 1893 లో అమెరికా పెయింటింగ్ జరిగిన యుద్ధంలో దీనిని పెయింటింగ్‌నుండి అమెరికా గెలుచుకొన్నది. ఆ తర్వాత బెల్జియం వలసగా స్వాతంత్ర్యంపొందిన కాంగోనుండి ఏటా రెండువేలదాలర్లకు అమెరికా కాలుకు పుచ్చుకొన్నది

ఇక్కడ ఎల్లప్పుడూ రెండు మూడు వేలమంది అమెరికా సైనికులు, అధికారులు వుంటూరని అంచనా.

ఈ ప్రాంతంనుండి అమెరికా వైదొలగివేయాలని డిమాండు చేయనున్నదని కాంగో ప్రధాని చార్టర ఫెడెల్ శాస్త్రి అనేకపార్టులు ప్రకటించి వున్నారు.

కాంగోలో పౌరజీవిత రక్షణకై ఐరాస సైన్యాలకు శ్రీ దయాళ్ ఉత్తరువు

కాంగోలో పౌరజీవితాన్ని సాధ్యమైనంతగా పరిరక్షించడంలో ఐరాస కన్నీదళాలను దుండగులు మొబుటూ సైనికులు అడ్డుకొన్నట్లయితే తుపాకులతో కాల్చివేయ వలసిందిగా కాంగోలో ఐరాస ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ ఈ వేళ ఉత్తరువు లిచ్చారు. కర్నల్ మొబుటూ సైనికులు, కొన్ని రాజకీయపక్షాలు, కలిసి పౌరజీవితం సాధ్యమైనంతగా అస్తవ్యస్తం చేయడానికి చట్టవ్యతిరేక మైన చర్యలు గావిస్తున్నారు. తిన్నీ కట్టుకొనేందుకే ఐరాస కన్నీదళాలకు అమెరికా కాలుకు పుచ్చుకొన్నవి

ఇక్కడ ఎల్లప్పుడూ రెండు మూడు వేలమంది అమెరికా సైనికులు, అధికారులు వుంటూరని అంచనా.

ఈ ప్రాంతంనుండి అమెరికా వైదొలగివేయాలని డిమాండు చేయనున్నదని కాంగో ప్రధాని చార్టర ఫెడెల్ శాస్త్రి అనేకపార్టులు ప్రకటించి వున్నారు.

క్యూబా

(1వ పేజీ తరువాయి)

మరియు సైనికులు ఇంకా చట్టబద్ధతేరకమైన పనులు సాగిస్తున్నారు. ప్రధాని అనుచరులను బలపరుస్తున్నారనే ఆరోపణపై కొంతమంది సుంపుగా వెళ్లి పారిపోయే ప్రయత్నం చేశారు. ఒక పోర్టుమార్షలును అరెస్టుచేశారు.

ఇప్పటి ఉన్నతాధికారులలో కేరళలోని అవినీతిని, హింసలను ఐరాస అధికారులు అరికట్టగలరని తెలుస్తోంది. వారి దోరణులేకుండా స్వతంత్రపరిస్థితిని మొబుటూ సైన్యంలో ఇక మీదట ఐరాస సైన్యాలు కట్టగి స్వతంత్రపరచగలవని కూడా తెలుస్తోంది.

తాను కాంగో నేతలతోనూ, కొన్ని ఆఫ్రికన్, పాశ్చాత్య సహాయం ఐరాస ద్వారా చేయవలసిందిగా వెల్లిడించుటకు ఐరాస కార్యదర్శి హామర్‌షోల్డ్ ఒక లేఖ పంపారు. కాంగోనుండి నైపుణ్యులను, ఉపసంహరించవలసిందిగా వెల్లిడించుట ఇంతకుముందు హామర్‌షోల్డ్ కోరారు.

మొబుటూ క్రమక్రమంగా గ్రామాలకు వెళ్లాడు. కనీ ఇరవై కాలాలను గంటలనుండి ఆయనకాడ కనపడించడం లేదు. ఎక్కడున్నాడో తెలుసుకోవాలని ఐరాస సేవలు ప్రయత్నిస్తున్నాయి. ఈ వేళ పరిస్థితి ఉన్నతాధికారులలో మొబుటూ సమావేశం కావలసివుంది కాని సమావేశానికి మొబుటూ రాలేదు. అప్పటి నుండే మొబుటూను గాలించడం ఎక్కువైంది.

శ్రీ దయాళ్ తమను కనకుండా కారంకాదు కలుసుకొని మొబుటూ సైన్యాలను నిరాయుధులను చేయకుండా పుండేచానికి, కమిషనర్ల ప్రభుత్వం చట్టబద్ధమైందని || గుర్తించడానికి శ్రీ దయాళ్ అంగీకరించాడని అధ్యక్షులకు సమర్పించిన నివేదికలో ప్రకటన చేశాడు.

ఆ ప్రకటన అవిధేయుని, అలా తప్పు ప్రచారం చేసినందుకు మందలించాలనే ఉద్దేశంతోగాక పుబూను తానిరోజూ కలుసుకోవటానని దయాళ్ ప్రకటించాడు.

కమిషనర్లు కేవలం సాంకేతిక నిపుణుల తప్ప మరేమీ కాదని, వారికి అధికారస్థాయి లేదని కమిషనర్ల చీఫ్ జాంబోతో స్వాతంత్ర్యంగా ఐరాస అధికారులకు తెలియచేసినట్లు వార్తలు అందాయి.

అమెరికా అరోపణ

బెదరింపులు

క్యూబా రహస్యంగా సైనికబలాన్ని పెంచుకోవానికి సోవియట్ కేంద్రం తదితర సామిష్టు కేంద్రాల సహాయ పడుతున్నారని నేటి రాత్రి అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. దీనివల్ల అది ప్రమాదకర పరిణామాలు సంభవిస్తాయని బెదరించింది.

అమెరికా ఖండంలోని 21 దేశాలు కలిసి ఏర్పరచుకొన్న ఒక సంస్థకు జాబు వ్రాస్తూ యీ విషయాన్ని తెలిపింది.

"అమెరికా ఖండానికి తెలుపలగల దేశాలనుండి - ముఖ్యంగా సోవియట్ కూటమికి చెందిన రాజ్యాలనుండి సహాయాన్ని పొంది ఇతర అమెరికా ఖండ దేశాలలో విప్లవాన్ని విస్తరింప చేయడానికి క్యూబా పూనుకుంటున్నది" అని అమెరికా వ్రాసింది.

దీనిని గురించి చెంతకే పరిశీలించడానికి పూనుకోవాలని ఇక అక్టోబరులో కోస్టారికాలో జరిగిన అమెరికా దేశాల విదేశాంగమంత్రుల సభకే నివేదించి ఐదిన ఆయా రాజ్యాల ప్రత్యేకసంఘాన్ని కోరింది.

పోలిష్టు దేశాలనుండి ఆయుధాలకొరకు సైనిక, పారిశ్రామిక నిపుణులనుకూడా క్యూబా తెచ్చుకుంటున్నదని ఆరోపిస్తూ ఆరోపించింది. ఇదంతా చాలా రహస్యంగా జరుగుతున్నదన్నారు.

గ్వాంటనామో దగ్గర రష్యా టాంకులు ?

మియామి (ఫ్లోరిడా), అక్టోబరు 28

క్యూబాలో అమెరికా స్థావరమైన గ్వాంటనామో నావికా స్థావరానికి సమీపంగా కొద్దిమైళ్ల దూరంలోని సోవియట్ దేశంలో తయారైన 80-45 భారీటాంకులు క్యూబా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వేయబడ్డాయని "మియామి హెరాల్డ్" పత్రిక ప్రకటించింది.

ఈ టాంకులన్నిటిని అక్కడున్న దట్టమైన అడవులలో దాచివుంచారని క్యూబా విప్లవ ప్రతీఘాతకశక్తుల సాయపడు ఫ్రాంకిస్కో కాజిగాస్ చెప్పాడని ఆపత్రిక వ్రాసింది.

జపాన్‌లో ఐదువేల మంది ప్రదర్శనలు

మంత్రివర్గం దిగిపోవాలని నినాదాలు

టోకియో, అక్టోబరు 28

ఇకెడా నాయకత్వాన వున్న జపాన్ మంత్రివర్గం దిగిపోవాలని నినాదాలిచ్చుకొంటూ ఐదువేల మంది విద్యార్థులు, కార్మికులు ఈ వేళ పాదయాత్రం ఇక్కడ ప్రదర్శన జేశారు.

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ జపాను పర్యటనను రద్దుచేయాలే ఉద్యమంలో పాల్గొన్నారనే ఆరోపణలపై కొంతమంది విద్యార్థులను కోర్టులో విచారిస్తున్నందుకు వ్యతిరేకంగా విద్యార్థి ఫెడరేషన్ ఈ ప్రదర్శనను ప్రారంభించింది.

పార్లమెంటుభవనం,ప్రధాని నివాసగృహం ఎదుట కూడ వీరు ప్రదర్శనలు జరిపారు.

విద్యాసంస్థల గృహం ఎదుట శాంతియుతంగా ప్రదర్శనలు జరుగుతుండగా పోలీసులు వారిపై దౌర్జన్యం చేశారు ఒక విద్యార్థిని అరెస్టుకూడ చేశారు.

చీరాల విద్యార్థుల సమ్మె కొనసాగింపు

చీరాల, అక్టోబరు 26

చీరాల వి. ఆర్. యస్. కళాశాల విద్యార్థుల సమ్మె ఈ వేళగూడ శాంతియుతంగా కొనసాగింది. వారి మేనేజ్‌మెంటువారు విద్యార్థుల న్యాయమైన కోర్కెలు అంగీకరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ ఒంగోలు సబ్‌కలెక్టరు ప్రయత్నించుచున్నారు. స్పెషల్ పోలీసులను అధికారులు ఇక్కడికి రప్పించారు.

నిరాయుధీకరణ, ఆయుధపోటీతగ్గింపు

ఇందుకు ఐరాస ప్రతిపాదనలు చేయాలని కృష్ణమీనన్ విజ్ఞప్తి

ఐరాస, అక్టోబరు 27

నిరాయుధీకరణ సంప్రతింపులు తిరిగి ప్రారంభమయేలాగా చూడాలన్న దృష్టితోనూ, ఆయుధోత్పత్తి పోటీని అరికట్టాలన్న దృష్టితోనూ, నిరాయుధీకరణ సమస్యపై ఐరాస నిర్దిష్టమైన ఆలోచనలను ప్రకటించాలని భారతి ప్రతినిధి కృష్ణమీనన్ నేడు ఐరాస రాజకీయ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ వేళ కృష్ణమీనన్ రెండు గంటల సేపు ప్రసంగించారు ఆయన మరికొన్ని సూచనలు కూడా చేశారు. అయితే, వీటికి తగినంత బలం లభించే అవకాశం ఉన్నప్పుడే ఈ సూచనలను తీర్మానం రూపంలో పెడతానన్నారు

కొత్తరకం అణ్వాయుధాలను తయారు చేయడాన్ని అన్ని దేశాలూ వెంటనే ఆపి వేయాలనీ, విదేశాల్లో కొత్తగా సైనిక స్థావరాలేవీ ఏర్పరచకుండా ఉండేందుకు రెండు కూటములవారూ ఒకరంబడిక చేసుకోవాలనీ, అన్నిరకాల అణ్వాయుధ ప్రయోగాలనూ నిషేధిస్తూ త్వరగా ఒడంబడిక కుదరాలనీ, నిరాయుధీకరణ విషయంలో తన కార్యాల్ని కొన్నిసూచనలు చేశారు.

భద్రతామండలి సభ్యత్వాన్ని పెంచి, నిరాయుధీకరణ చర్యలను అమలు జరిపించే అధికారం దానికే అప్పగించాలని కూడా ఆయన సూచించారు. భద్రతా సంఘంలో వీటో సూత్రం ఉండరాదన్నారు.

"మానవుడు యుద్ధాన్ని నిర్మూలించడమో, లేక యుద్ధం మానవుణ్ని నిర్మూలించడమో - ఈ రెండే మార్గాలు జాతి ముందున్న మార్గాలు"ని మీనన్ అన్నారు.

నిరాయుధీకరణ చర్చలు శిఖరాగ్ర స్థాయినుండి విదేశాల మంత్రుల స్థాయికు దిగజారి పోయినా ఆయన మరికొన్ని సూచనలు కూడా చేశారు. అయితే, వీటికి తగినంత బలం లభించే అవకాశం ఉన్నప్పుడే ఈ సూచనలను తీర్మానం రూపంలో పెడతానన్నారు

కొత్తరకం అణ్వాయుధాలను తయారు చేయడాన్ని అన్ని దేశాలూ వెంటనే ఆపి వేయాలనీ, విదేశాల్లో కొత్తగా సైనిక స్థావరాలేవీ ఏర్పరచకుండా ఉండేందుకు రెండు కూటములవారూ ఒడంబడిక చేసుకోవాలనీ, అన్నిరకాల అణ్వాయుధ ప్రయోగాలనూ నిషేధిస్తూ త్వరగా ఒడంబడిక కుదరాలనీ, నిరాయుధీకరణ విషయంలో తన కార్యాల్ని కొన్నిసూచనలు చేశారు.

భద్రతాసంఘం సభ్యత్వాన్ని

ఫ్రాన్స్ అంతటా ప్రదర్శనలు

అల్జీరియాకు స్వాతంత్ర్యం ఇవ్వాలనే కోర్కెపై

పారిస్, అక్టోబరు 28

పారిస్‌లో జరిగిన ప్రభుత్వంపైన "అల్జీరియాలో శాంతి" ప్రదర్శన కాక ఫ్రాన్సు నేరుతుంటూ ట్రేడ్ యూనియన్లు, కార్మికులు, విద్యార్థి సంఘాలు వేరువేరుప్రదర్శనలు జరిపాయి.

పని నిలుపుదలలు, సభలయాపంలో అల్జీరియాలో శాంతి నెలకొల్పాలనే కోర్కె వ్యక్తీకరింపబడింది. అధికారులు నిషేధించిన ఫలితంగా ఊరేగింపులు జరగలేదు.

దౌర్జన్యం జరిగినప్పటికీ, వెనకాడక పదకొండు విద్యార్థులు శాంతపరచడానికి ప్రయత్నించిన ఒక విద్యార్థి కాయపడినపై ఒక పోలీసు చేయివేసుకొన్న సమయ ఒకరి జరిగింది తరువాత ప్రదర్శకులు ఆ పోలీసును పట్టుకొని నడిరోడ్డుకి త్రోయడానికి విఫలయత్నం జరిపారు.

కేన్స్‌వద్ద విద్యార్థులు, కార్మికులు జరిపిన ప్రదర్శనను చెదరగొట్టడానికి బాష్పవాయువును ఉపయోగించారు.

టీలోజ్‌లో ట్రేడ్ యూనియన్, విద్యార్థి సంఘాలు ప్రసంగించినతరువాత స్టేడియంలో స్థలం దొరకక వేలమంది ప్రజలు బయటనే ఉండి పొయ్యారు.

ఎట్టి సంఘటనలు లేకుండా రెన్నెస్, డిజాన్, సెంట్ నజేయిర్ - ఫెర్రాండ్‌లలో పెద్ద ప్రదర్శనలు జరిగాయి.

నెవార్‌లో 1500 మంది ప్రదర్శకులు నిషేధాజ్ఞను ఉల్లంఘించి ఊరేగింపు జరపడానికి ప్రయత్నించారు. భద్రతాదళాలతో తరువాత జరిగిన ఘర్షణలో రైఫిల్ మడమలతోటి పట్టుకొట్టి గాయాలు తగిలాయి. వారిలో ఒకరిని ఆసుపత్రిలో చేర్చారు.

మార్సెయిల్సులో కూడా అన్ని చోట్లలాగానే ఒక గంటసేపు పని నిలుపుదల జరిగింది. సమావేశాలు కూడా జరిగాయి.

అవిగ్నాన్, మాంటోపెల్లియర్ బిల్లీ, లేలలో జరిగిన సభలకు రెండువేల నుండి మూడువేలవరకు ప్రజలు హాజరయ్యారు. ఉత్తర ప్రాంతంలో నిన్న బొగ్గుగనులలో పనులఆలస్యం జరిగింది లిల్లీ, కాలైస్ ఇస్సు ఇనుము ఉక్కు పరిశ్రమలలో పని నిలుపుదల జరిగింది.

డకర్కిలో చేపకార్మికులు ఒక గంటసేపు పని కట్టిపెట్టారు. ఉత్తర ఫ్రాన్స్‌లోని మిగతా పట్టణాలలో కూడ ఎట్టి సంఘటనలు లేకుండా సభలు జరిగాయి.

రాను రాను నీడులలో ప్రదర్శనలు ఉధృతం కాబోచ్చాయి. ప్రదర్శకులను భారీచేసి పెల్లిపోలసిందిగా పోలీసులు ఆజ్ఞలిచ్చారు. కాని, సభలు తొలగక ఏర్పాటు చేసిన ఫ్రాన్స్ విద్యార్థుల సంఘం సభా భవనంలో స్థలం దొరకని విద్యార్థులు నిరసిక పరిధిలో బహిరంగ ప్రదేశపు జనపుంజాలకి పాల్గొంటుందని పోలీసు అధికారులు అంగీకరించారని తెలియచేసింది.

అటువంటి ఒప్పందమేమీ జరగక లేదని తరువాత పోలీసు అధికారులు అన్నారు

సభ ముగిసిన తరువాత వివిధ ప్రాంతాల్లో విద్యార్థులకు పోలీసులకు ఘర్షణలు జరిగాయి.

భారత పారిశ్రామిక వస్తువుల దిగుమతికి యూరప్ దేశాల అడ్డంకు

